# ఇండియన్ ఎకానమీ

## సామాజిక రంగం – అభివృద్ధి

✪ 6 – 14 సంవత్సరాల బాలబాలికలకు నిర్బంధ ఉచిత విద్య ప్రభుత్వ బాధ్యత అని తెలిపే అధికరణం ఏది?

జ: 45 వ అధికరణం

✪ విద్య ఏ జాబితాలో ఉంది?

జ: ఉమ్మడి జాబితా

✪ బాలబాలికలకు ప్రాథమిక విద్యను ప్రాథమిక హక్కుగా మార్చిన రాజ్యాంగ సవరణ ఏది?

జ: 86వ రాజ్యాంగ సవరణ

✪ 86వ రాజ్యాంగ సవరణ ఎప్పుడు ఏర్పాటు చేశారు?

జ: 2002, డిసెంబరు 13

✪ ప్రాథమిక విద్యను ప్రాథమిక హక్కుగా మార్చడానికి ఏ అధికరణాన్ని రాజ్యాంగంలో చేర్చారు?

జ: 21A అధికరణం

✪ రైట్ టు ఎడ్యుకేషన్ చట్టం ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?

జ: 2009

✪ రైట్ టు ఎడ్యుకేషన్ చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

జ: 2010, ఏప్రిల్ 1

✪ కొఠారి కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

జ: 1966

✪ కొఠారి కమిషన్ విద్యపై ఎంత శాతం వ్యయం చేయాలని సిఫారసు చేసింది?

జ: GDPలో 6%

✪ 1951 – 52లో విద్యారంగానికి ఎంత కేటాయింపు చేశారు?

జ: రూ. 64.66 కోట్లు (GDPలో 0.64%)

✪ 1990 – 91లో విద్య కేటాయింపులు ఎంత?

జ: రూ. 19,615 కోట్లు (3.84%)

✪ 2013 – 14లో విద్య కేటాయింపులు ఎంత?

జ: రూ. 4.27 లక్షల కోట్లు (3.10%)

✪ ఆపరేషన్ బ్లాక్ బోర్డును ఎప్పుడు ప్రారంభించారు?

జ: 1986

✪ ఆపరేషన్ బ్లాక్ బోర్డు పథకం ఏ సంవత్సరం నుంచి అమల్లోకి వచ్చింది?

జ: 1987, ఏప్రిల్ 1

✪ ఆపరేషన్ బ్లాక్ బోర్డు పథకాన్ని ఉన్నత పాఠశాలలకు ఏ సంవత్సరం నుంచి విస్తరించారు?

జ: 2000 – 01



R-24-11-17

✪ సర్వశిక్షా అభియాన్ (SSA) ఎప్పుడు ప్రారంభించారు?

జ: 2000 – 01

✪ SSA ప్రధాన లక్ష్యం ఏమిటి?

జ: సార్వత్రిక ప్రాథమిక విద్య

✪ మానవ వనరుల అభివృద్ధికి దోహదం చేసే ప్రధాన రంగాలు ఏవి?

జ: విద్య, వైద్యం

✪ మానవ వనరుల అభివృద్ధికి వెచ్చించే వ్యయాన్ని ఏమంటారు?

జ: మానవ మూలధనం

✪ 5 సంవత్సరాల్లోపు ప్రాథమిక పూర్వవిద్యను ఏమంటారు?

జ: నియత విద్య

✪ ప్రాథమిక విద్య అంటే ఏమిటి?

జ: 1 – 5 తరగతుల వరకు విద్య

✪ ప్రాథమిక ఉన్నత విద్యలో ఏ తరగతులు ఉంటాయి?

జ: 6 – 7

✪ 8 – 10 తరగతులు ఉన్న విద్య ఏది?

జ: మాధ్యమిక విద్య

✪ హయ్యర్ సెకండరీ (ఇంటర్మీడియట్) విద్య ఏది?

జ: 11, 12 తరగతులు

✪ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (KGBV) ఎప్పుడు ప్రారంభించారు?

జ: 2004, జులై 1

✪ KGBVలు ఎవరి కోసం ఉద్దేశించినవి?

జ: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అనాథ బాలికలు

✪ మధ్యాహ్న భోజన పథకాన్ని తొలిసారిగా ప్రవేశపెట్టిన రాష్ట్రం ఏది?

జ: తమిళనాడు

✪ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

జ: 1995, ఆగస్టు 15

✪ రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ (RMSA) ఎప్పుడు ప్రారంభించారు?

జ: 2009

✪ RMSA ప్రధాన లక్ష్యం ఏమిటి?

జ: మాధ్యమిక స్థాయిలో డ్రాపౌట్స్ తగ్గించి, హాజరు పెంచడం

✪ సమాచార, సాంకేతిక విజ్ఞానం ద్వారా విద్యను బోధించే లక్ష్యంతో ప్రారంభించిన పథకం ఏది?

జ: విద్యావాహిని

www.eenadupratibha.net

✪ విద్యావాహిని పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

జ: 2003, జూన్ 1

✪ ఆదర్శ పాఠశాలలు (Modal Schools) ఎప్పుడు ప్రారంభం అయ్యాయి?

జ: 2010, ఏప్రిల్ 1

✪ సాక్షర భారత్ ఎప్పుడు ప్రారంభమైంది?

జ: 2010

✪ కింగ్ సీజోంగ్ లిటరసీ అవార్డు ఎవరు ఇస్తారు?

జ: UNESCO (United Nations Educational, Scientific and Cultural Organisation)

✪ కింగ్ సీజోంగ్ లిటరసీ అవార్డు పొందిన భారత విద్యా పథకం ఏది?

జ: సాక్షర భారత్

✪ నేషనల్ స్కిల్ సర్టిఫికేషన్, మానిటరింగ్ రివార్డ్స్ స్కీమ్ ప్రారంభించిన తేది?

జ: 2013, సెప్టెంబరు 13

✪ రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ (RUSA) ప్రధాన లక్ష్యం ఏది?

జ: విశ్వవిద్యాలయాలకు నిధుల పెంపు, ఉన్నత విద్య అభివృద్ధి

✪ RUSA (రూసా) ఎప్పుడు ప్రారంభించారు?

జ: 2013, అక్టోబరు 4

✪ మొదటి జాతీయ విద్యా విధానం ఎప్పుడు ప్రారంభమైంది?

జ: 1986

✪ జిల్లా ప్రాథమిక విద్యా పథకం (DPEP) ఎప్పుడు ప్రారంభించారు?

జ: 1994

✪ జాతీయ అక్షరాస్యత మిషన్ ఎప్పుడు ఏర్పాటైంది?

జ: 1988

✪ శిక్ష కర్మి ప్రాజెక్ట్ ఏ రాష్ట్రంలో అమలవుతోంది?

జ: రాజస్థాన్

✪ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఎప్పుడు స్థాపించారు?

జ: 1953

✪ UGC కి చట్టబద్ధత ఎప్పుడు లభించింది?

జ: 1956

✪ నవోదయ పాఠశాలలను ఎప్పుడు స్థాపించారు?

జ: 1985 – 86

✪ కేంద్రీయ స్కూళ్లను ఎప్పుడు స్థాపించారు?

జ: 1962

www.eenadupratibha.net

✪ 2012 – 13 నాటికి అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదైన పిల్లల సంఖ్య?

జ: 35.3 మిలియన్లు

✪ 2013 – 14 లో దేశంలోని ప్రాథమిక పాఠశాలల సంఖ్య?

జ: 8,58,916

✪ విశ్వవిద్యాలయాల కమిషన్ ఎప్పుడు ఏర్పాటైంది?

జ: 1948

✪ స్వాతంత్ర్యానంతరం విద్యపై నియమించిన మొదటి కమిషన్ ఏది?

జ: విశ్వవిద్యాలయాల కమిషన్/ రాధాకృష్ణన్ కమిషన్

✪ మొదలియార్ కమిషన్‌కు మరో పేరు?

జ: సెకండరీ విద్యా కమిషన్

✪ మొదలియార్ కమిషన్ ఎప్పుడు ప్రారంభించారు?

జ: 1952 – 53

✪ ఈశ్వరీబాయ్ పటేల్ కమిటీ ఎప్పుడు ఏర్పాటైంది?

జ: 1977

✪ సాంఘిక ఉపయోగ ఉత్పాదక కృత్యాలు (SUPW) ప్రవేశపెట్టాలని తెలిపిన కమిటీ ఏది?

జ: ఈశ్వరీబాయ్ పటేల్

✪ నూతన జాతీయ విద్యా విధానాన్ని ఎప్పుడు రూపొందించారు?

జ: 1986

**రైట్ టు ఎడ్యుకేషన్ చట్టం – 2009**

**(Right To Free & Compulsory Education Act – 2009)**

✪ ఈ చట్టాన్ని 2009లో ఏర్పాటు చేశారు.

✪ ఇది 2010, ఏప్రిల్ 1 నుంచి అమలైంది.

**ప్రధాన అంశాలు:**

✪ ఆదేశ సూత్రాల్లో ఆర్టికల్ 45 ద్వారా 6 – 14 సంవత్సరాల్లోపు పిల్లలకు ప్రాథమిక విద్య అందించడం.

✪ 86వ సవరణ (2002) ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను ఒక హక్కుగా మారుస్తూ 21(A) ఆర్టికల్‌ను చేర్చారు.

✪ అయితే ఈ చట్టం మైనారిటీ విద్యాసంస్థలకు వర్తించదని సుప్రీంకోర్టు 2014, మే 6న ఇచ్చిన తీర్పులో పేర్కొంది.

✪ 6 – 14 సంవత్సరాల బాలబాలికలను పాఠశాలలో చేర్పించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక సంస్థలు చొరవ తీసుకోవాలి.

✪ 1 – 5 తరగతి విద్యార్థుల నివాస ప్రాంతానికి కిలోమీటరు పరిధిలోనే పాఠశాల ఉండాలి.

✪ అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో 25% సీట్లను పేదలకు కేటాయించాలి.

✪ ప్రవేశ పరీక్షలు నిర్వహించకూడదు.

✪ ప్రవేశ రుసుం, క్యాపిటేషన్ ఫీజులు వసూలు చేయకూడదు.

✪ ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి 1 : 30 గా ఉండాలి.

- ఈ చట్టాన్ని అమలు చేసేందుకయ్యే వ్యయాన్ని కేంద్ర రాష్ట్రాలు 65 : 35 నిష్పత్తిలో పంచుకుంటాయి.
- కేంద్రీయ, నవోదయ పాఠశాలల్లో పేదలకు సీట్లు కేటాయించాలి.
- విద్యార్థులకు ఎట్టిపరిస్థితుల్లోనూ శారీరక, మానసిక శిక్షలు విధించకూడదు.
- సత్వర గ్రామీణ నీటి సరఫరా పథకాన్ని 1992 – 93 నుంచి అమలు చేశారు.
- సంపూర్ణ పారిశుధ్య పథకం 1999లో ప్రారంభమైంది.
- ఇందిరా ఆవాస్ యోజన 1985లో ప్రారంభమైంది.
- మానవాభివృద్ధిలో అత్యంత కీలకమైన రంగాలు : విద్య, వైద్యం.
- జననీ సురక్షా యోజన 2005, ఏప్రిల్ 12న ప్రారంభమైంది.
- వందేమాతరం పథకం 2004, ఫిబ్రవరి 9న మొదలైంది.

**రచయిత: దాసరి రాజేందర్**

www.eenadupratibha.net
www.eenadupratibha.net